# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 09 నవంబరు , 2024 | పేజీలు :8


## ఇసుక ట్రాక్టర్ పట్టివేత




**ప్రజా పక్షం/ముత్తారం :** ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల మేరకు కాల్వశ్రీ రాంపూర్ మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన పోగుల గణేష్ ఇసు కను అక్రమంగా తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు మైదంబండ గ్రామశివారులో అక్రమ ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఎస్ఐ అన్నారు.

# ప్రతి గ్రామానికీ టెలికాం సేవలు

### జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** జిల్లాలోని ప్రతి గ్రామానికి టెలికాం సేవలు అందే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, తెలంగాణ టెలికాం సర్కిల్ జాయింట్ సిసిఎసిఎం సంపత్ తో కలిసి బిఎస్ఎన్ఎల్, టి ఫైబర్, ఎయిర్ టెల్, జియో నెట్వర్క్ ల ప్రతినిధులు, విద్యుత్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టెలికాం సేవలు అందని గ్రామాలలో వెంటనే టవర్ నిర్మాణాలు పూర్తిచేసి సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, పిడిఎస్ బియ్యం, ఆసరా పింఛన్లు, ఉపాధి హామీ కూలీల వేతనాలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో టెలికాం అధికారులు ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెలికాం సంస్థల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వర్ని ఎస్సై



**ప్రజాపక్షం/బోధన్:** లంచం తీసుకుంటూ ఓ ఎస్సై ఏసీబీ అధికారులకు శుక్రవారం పట్టుబడిన ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో చోటుచేసుకుంది. లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వర్ని మండల కేంద్రంలో గత ఐదు రోజుల క్రితం శ్రీకాంత్, నాగరాజు అనే ఇద్దరు వ్యక్తల మధ్య గొడవ కావడంతో శ్రీకాంత్ అనే వ్యక్తికి గాయాలు కాగా ఆయన పోలీసులను ఆశ్రయించాడు. వర్ని ఎస్సై కృష్ణ కుమార్ నాగరాజుపై 402సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. నాగరాజు స్టేషన్ బెయిల్ కోసం ఎస్సైని కోరగా రూ. 50వేలు లంచం కావాలని డిమాండ్ చేసినట్లు బాధితుడు తెలిపారు. బాధితుడు నాగరాజు రూ.20వేలు ఇచ్చేందుకు అంగీకరించి ఏసీపీ అధికారులను ఆశ్రయించినట్లు తెలిపారు. నాగరాజ్ శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కృష్ణ కుమార్ కి రూ. 20వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్‌పీ శేఖర్ గౌడ్ వెల్లడించారు. ఎస్సై కృష్ణ కుమార్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపారు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి
## మరొకరికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన సుంచు రమేష్ శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, మరో వ్యక్తి చంద్రమౌళి తీవ్రంగా గాయపడ్డాడు. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ పరిధిలోగల వెంకటేశ్వర పల్లి చెందిన సుంచు రమేష్ (35) సంవత్సరాలు గల వ్యక్తితోపాటు వారి స్నేహితుడు చంద్రమౌళి తో కలిసి ద్విచక్ర వాహనంపై జమ్మికుంటకు వెళుతున్న క్రమంలో గుంపుల బ్రిడ్జి మూలమలుపు వావిలాల పల్లి వద్ద ఆగి ఉన్న డీసీఎం వ్యాను ఢీ ఢీకొట్టడంతో రమేష్ తలకు తీవ్ర గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందగా, మరొక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం జరిగిన వెంటనే పదుల సంఖ్యలో జనం గుమిగూడి గాయపడ్డ వ్యక్తితో పాటు మృతి చెందిన రమేష్ ను జమ్మికుంట ఆస్పత్రికి తరలించారని అన్నారు. కాగా పోలీసులకు విషయం తెలియడంతో పోలీస్ సిబ్బందితో వెళ్లి వివరాలు సేకరించారు. మృతుడు రమేష్ కి భార్య శిరీష తో పాటు ఒక కుమారుడు ఒక పాప ఉన్నారు. రోడ్డు ప్రమాదంలో రమేష్ మృతి చెందడం పట్ల వారి కుటుంబంలో విషాదం నెలకొంది.



# బస్సును ఢీ కొట్టిన బైక్..
## ఇద్దరికీ గాయాలు




**ప్రజాపక్షం/ఎడపల్లి:** వేగంగా వెళ్తూ ఆర్టీసీ బస్సును బైక్ ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరికీ గాయాలైన ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. బోధన్ నుంచి నిజామాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు జాన్కంపేట్ బస్టాండ్‌లోకి వెళ్తుండగా నిజామాబాద్ నుంచి ధూపల్లి వైపు వేగంగా వెళ్తున్న టీఎస్ 16 ఈవీ8936 నంబర్ గల పల్సర్ బైక్ బస్సును ఢీకొట్టింది. దీంతో బైక్‌పై నుంచి పడి ధూపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో బైక్ ముందు భాగం పూర్తిగా ధ్వంసం కాగా బస్సు వెనుక భాగం ధ్వంసమైంది. దీనిపై ఆర్టీసీ అధికారులు ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ముగిసిన దండారి ఉత్సవాలు

**ప్రజాపక్షం/తిర్యాణి:**ఆదివాసీలు ఎంతో వైభవంగా జరుపుకునే దండారి సంబురాలు శుక్రవారం తిర్యాణి మండలంలో ఘనంగా ముగిసాయి. ఆదివాసుల ఆచారం ప్రకారం దీపావళికు ముందు బోగి పండగతో ప్రారంభించి తరవాత కోలబోడి పండగతో ముగిస్తారు. తిర్యాణి మండలంలోని పలు గ్రామాల్లో ఈ పండగ జరుపుకొని దండారి దైవానికి ప్రత్యేక పూజలు చేసి వీడ్కోలు పలికారు. సంబరాల్లో గుస్సాడి వేషం వేసిన వారు ఇన్ని రోజు స్నానాలు లేక ఉన్నారు. కోలబోడి నాడు సమీప వాగులో స్నానాలు చేసి గుస్సాడీలు దీక్ష విరమించారు.

## సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే శిక్షణా కార్యక్రమం

**ప్రజాపక్షం/కాసిపేట:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల షెడ్యూల్ సర్వేలో భాగంగా మంచిర్యాల కలెక్టర్ ఆదేశానుసారం సర్వే ఫామ్స్‌ను 73 మంది ఎన్యూమరేటర్స్‌కు అందచేయడం జరిగిందని ఎంపిడిఓ సత్యానారాయణ సింగ్ తెలిపారు. అలాగే సర్వే అన్ని గ్రామ పంచాయతీలలో ప్రారంభించాలని, కోమటిచెను, తటిగుడా, కొనూర్ గ్రామ పంచాయతీ లలో సర్వే చేస్తున్న తీరును పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ షేఖ్ సఫ్దర్ అలీ, ఎఎస్ఓ అమరేందర్ రెడ్డి, సూపరింటెండెంట్ లక్ష్మ య్య, సీనియర్ సహాయకులు లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉద్యోగులను సత్కరించిన గ్రామస్తులు



**ప్రజాపక్షం/బాన్సువాడ:**బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో ఇటీవల విద్యుత్‌శాఖలో సేవలు అందించి బదిలీపై వెళుతున్న సీనియర్ లైన్మెన్ అనిల్, లైన్మెన్ దస్తగిరిలను శుక్రవారం గ్రామస్తులు శాలువా పూల మాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ గంగుల గంగారాం, వైస్ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, నాయకులు కుమ్మరి రాజు, లక్ష్మాగౌడ్, అందె రమేష్, మోహన్ రెడ్డి, అనంత్ రెడ్డి, హన్మాండ్లు, జీవన్, దత్తు, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల వారోత్సవాలు

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :**బాలల హక్కుల వారోత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని జిల్లా సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 8 నుండి 14 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబోయే బాలల హక్కులవారోత్సవాలలో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖలోని అన్ని విభాగాల అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ మహేష్, డిహెచ్ఇడబ్ల్యు మిషన్ కోఆర్డినేటర్ శారద, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ బాల ప్రవీణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో ఇబ్రహీంపట్నంకు చెందిన ఫార్మర్ ప్రొడ్యుసర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ కుంబాల రాజిరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డితో కలిసి శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ ఫార్మర్ ప్రొడ్యుసర్ ఆర్గనైజేషన్ అనే సంస్థ రైతులు అందరూ కలిసి ఏర్పాటు చేసుకున్నారు. రైతులే వ్యాపారులుగా యజమానులుగా ఎదగాలని సదుద్దేశ్యంతో రైతులు ఈ సంస్థను ఏర్పాటు చేసుకోవడం చాలా అభినందనీయమని అన్నారు. రైతులు దళారులకు తమ ధాన్యాన్ని అమ్మిమోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతుధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పివో డైరెక్టర్లు దేవదాస్, రాజు, భూమారెడ్డి, మాజీ సర్పంచ్ దొంతుల శ్యామల తుకారాం, మాజీ ఎంపిటిసిలు పొన్‌కంటి వెంకట్, తిమ్మని రాములు, దోమకొండ చిన్న రాజన్న, దూదిగాం గంగాధర్, బాయ్ లింగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## వాలీబాల్ జోనల్ స్థాయికి పోటీలకు అభిరామ్



**ప్రజాపక్షం/ నస్పూర్:**వాలీబాల్ జోనల్ స్థాయి పోటీలకు అభిరామ్ ఎన్నికైనట్లు నస్పూర్ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. దామోదర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6న మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని తాళ్ళపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ సెలక్షన్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన మంచిర్యాల జిల్లా జట్టు జోనల్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. జోనల్ పోటీలకు ఎంపికైన వారిని మంచిర్యాల జాబ్ సెక్రటరీ శ్రీ పని రాజా, టోర్నమెంట్ ఆర్గనైజర్ కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయ సంఘం నాయకులు బన్న రవీందర్, పత్తి సత్తయ్య, గాజుల శ్రీనివాస్‌లు అభినందించారు. జోనల్ స్థాయిలో జరిగే వాలీబాల్ పోటీలకు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కొండగొర్ల విటల్‌తో కలిసి అభిరామ్, జట్లు క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు.

## ఎన్నికల పెండింగ్ బిల్లుల మంజూరుకు వినతి



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:**గత సంవత్సర కాలంలో జిల్లాలో జరిగిన ఎంఎల్ఎ ఎంపి ఎన్నికల్లో వివిధ రకాల సేవలు అందించిన వారికి ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని బాధితులు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసిఫాబాద్ లో జరిగిన ఎన్నికలకు సంబంధించి భోజన వసతి కల్పించిన వారికి 18 లక్షలు, వీడియో గ్రాఫర్స్ కు 15 లక్షలు, పెట్రోల్ డీజిల్ పోసిన బంకు యజమానికి 17 లక్షలు, కంప్యూటర్ దుకాణదారునికి 13 లక్షలు, వాహనాలు ఏర్పాటు చేసిన వారికి 7.5 లక్షలు పెండింగ్ బకాయిలు ఉన్నాయన్నారు. ఇంత పెద్ద మొత్తంలో బకాయిలు ఉండడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఇఓ దృష్టికి తీసుకువెళ్లగా నెలరోజుల్లో పెండింగ్ బిల్లులు మంజూరు అయ్యేలా చూస్తామని తెలిపినట్లు వివరించారు. ఒకవేళ అధికారులు పెండింగ్ బిల్లులు మంజూరు చేయకుంటే రానున్న రోజుల్లో ఆందోళన చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు సుదర్శన్, సలీం, వంశీ, గుండ సోను, తిరుపతి పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ప్రజాపక్షం/రామడుగు;**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సంధర్భంగా మండలంలోని గోపాల్ రావు పేట గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ శుక్రవారం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకట్‌రాంరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన ఇ.హరిప్రియ (10వ), ఎ.మేఘన(10వ), రణవాదిత్య, రహమతున్నీష (9వ) తరగతి విధ్యార్థులకు నగదు బహుమతులను సత్య ప్రసన్న అందజేశారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ విధ్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి పట్టుదలను స్ఫూర్తిగా తీసుకుని రాజకీయాల్లోకి వచ్చి పేద ప్రజల మన్ననలు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మంజుశ్రీ, ఉపాధ్యాయులు, మాజీ వార్డు మెంబర్ ఎగోలపు హరీష్, మాజీ విద్యాకమిటీ చైర్మన్ సాయిలు తదితరులున్నారు.



## ఓటు హక్కును వినియోగించుకోవడం అందరి బాధ్యత



**ప్రజాపక్షం/చెన్నూర్ :**ఓటు హక్కును వినియోగించుకోవడం అందరి బాధ్యత అని, ఓటుతో దేశ ప్రగతిని మార్చే శక్తి ఉందని, పౌరులకు పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగం కల్పించిన ఆయుధం ఓటు హక్కు అని చెన్నూరు ఎంపిడిఓ మోహన్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటును మనం వినియోగించుకోవడంతో పాటు మన తోటి వారు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం విఓఎ లకు రంగోలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్టు మేనేజర్ ప్రమీల, సిబ్బంది రవి కుమార్, రాజమల్లు, శంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా రామాగౌడ్



**ప్రజాపక్షం/మల్లాపూర్:**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా ముత్యంపేట గ్రామానికి చెందిన గొల్లపల్లి రామాగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పరశురాం గౌడ్ చేతుల మీదుగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉత్తర్వులు అందుకున్నారు. ఈ మేరకు నూతనంగా నియామకమైన రామాగౌడ్ మాట్లాడుతూ తన నియమానికి సహకరించిన గౌడ సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లవేళలా అందరికి అందుబాటులో ఉండి సంఘం అభివృద్ధికి సేవలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు రాజేశ్వర్‌గౌడ్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల అధ్యక్షులు బండి లింగస్వామి, సుభాష్ గౌడ్ ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజాపక్షం/ఇచ్చోడ:** ఇచ్చోడ మండలంలో నేడు (శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని స్థానిక ట్రాన్స్‌కో ఇంఛార్జ్ ఏఈ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రమైన ఇచ్చోడతో పాటు నర్సాపూర్ (ఆర్) 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతులు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదా రులు సహకరించాలనీ ఆయన కోరారు.

**వాంకిడి:**వాంకిడి మండల కేంద్రంలోని 33 కెవి సబ్ స్టేషన్ మరమత్తుల కారణంగా శనివారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఎఇ శ్రీనివాస్ తెలిపారు. కలుగుతున్న అసౌకరాన్ని గమనించి వినియోగదారులు సహకరించగలరని కోరారు.

**కాగజ్ నగర్ :**కాగజ్ నగర్ టౌన్ లోని 33/11 కేవి సబ్ స్టేషన్ల నెల వారి మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ కాగజ్ నగర్ టౌన్ ఏఈ కమలాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.

## ట్రస్మా జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) జిల్లా కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్.రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించటానికి అందరూ కలిసి ముందుకు సాగాలన్నారు. రాష్ట్రశాఖ తరపున పూర్తి సహాయ సహకారాలందిస్తామన్నారు. అలాగే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యుల పేర్లు ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా శ్యామ్ సురేందర్‌రెడ్డి, అధ్యక్షులుగా కిషోర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా సత్యనారాయన, ముఖ్య సలహాదారుగా దిగంబర్‌రావు, కన్వీనర్‌గా రాజు, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం, రమేష్, ప్రవీన్, సంయుక్త కార్యదర్శులుగా ప్రవీన్, సురేష్‌గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కార్తీక్, రాజేశ్వర్‌గౌడ్, సభ్యులుగా ప్రసన్నకుమారి, కృష్ణవేణి, హన్మంతరావు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, బాపిరెడ్డి, యాదిరెడ్డి, రాంచందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా ఛట్ పూజలు

**ప్రజాపక్షం/కాగజ్ నగర్:**కాగజ్ నగర్ పట్టణంలో ఎస్‌పిఎం క్రీడా మైదానంలో దీపావళి సందర్భంగా ఉత్తర భారతీయులు జరుపుకొనే ఛట్ పూజలు ఘనంగా నిర్వహించారు. దీపావళి తరువాత వచ్చే ఆరవ రోజున ఉత్తర భారతీయులు జరుపుకొనే ఛట్ పూజలు గురువారం సాయంత్రం ప్రారంభమై శుక్రవారం సూర్యోదయానికి ముగిసాయి. సూర్యదేవుడికి రెండురోజుల పాటు కఠోరదీక్ష చేపట్టి కొలనులోకి దిగి దీపాలు వెలిగించి నైవేద్యంగా పండ్లు సమర్పించడం ఆనవాయితి. శుక్రవారం ముగింపు పూజ కార్యక్రమంలో మాజీ జెడ్‌పి చైర్మన్ కొనేరు కృష్ణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్తర భారతీయ ప్రజలకు ఛట్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## అఖిల భారత యాదవ మహాసభ పట్టణ అధ్యక్షుడిగా పోసాని శ్రీనివాస్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :**అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి మున్సిపల్ ప ట్టణ అధ్యక్షులుగా పో సాని శ్రీనివాస్ యా దవ్ ను నియమించిన ట్లు జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యా దవ్, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు సందనవేణి రాజేందర్ యాదవ్ తెలిపారు. ఈమేరకు శ్రీని వాస్ యాదవ్ కు శుక్రవారం పెద్దపల్లిలో ని యామక పత్రం అందజేశారు. రానున్న రో జుల్లో యాదవులను ఏకతాటిపైకి తెచ్చి యా దవుల సమస్యల పరిష్కారానికి అగ్ర నాయ కులు, స్థానిక నాయకుల సహకారంతో కృషి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు.

## నెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**ప్రజాపక్షం /సుల్తానాబాద్:**రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎంపిక య్యారు.ఈనెల 4న రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని వాణి సెకండరీ పాఠశా లలో జిల్లా స్థాయి నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సబ్ జూనియర్స్ నెట్ బాల్ పోటీలలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ధనుష్, శివరాం లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక య్యారు.ఈ నెల 8, 9,10 వ తేదీలలో నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో పాల్గొననున్నట్టు వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సి పల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో, క్రీడలను ప్రోత్సహించడంలో ఐపిఎస్ పాఠశాల ముందుంటుందని అన్నారు.

## నేడు విద్యుత్‌కి అంతరాయం

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల ంలోని ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఖ మ్మంపల్లి,లక్కారం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రా మాలకు శనివారం " ఉదయం 09:00 గంల నుండి 11:00 గంల విద్యుత్ ఉప కేంద్రము లో విధ్యుత్ సరఫరా నిలిపి వేసి మరమ్మత్తుల తో పాటు చెట్ల కొమ్మలతో తొలగింపు ఉన్నం దున విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరు గుతుందని దీనికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలనిఅసిస్టెంట్‌ట్రాన్స్కోఎఇకోరా రు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లిజిల్లాము త్తా రం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార స ంఘం ఆధ్వర్యంలోని వరి ధాన్యం కొ ను గోలు కేంద్రాలను నేడు శనివారం ప్రారంభిం చినట్లు సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాద గిరిరావుతెలిపారు.ముత్తారంఉదయం 09 :0 0గం,,లకు , అడవి శ్రీరాంపూర్ 09:30 ని,, లకు, జిల్లెలపల్లి 10: 00గం,,లకు,లక్కారం 1: 00గం,,లకు , సర్వారం 1:30 ని,,లకు, పోతారం2:00గం,,లకు,పారుపల్లి2: 30ని ,,లకు,దర్యపూర్ 3:00 లకు ప్రారంభోత్సవం కలదు కావున ప్రజా ప్రతినిధులు,రైతులు , అందరూ సకాలములో హాజరై విజయ వంతం చేయాలని సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు తెలిపారు.

## సిలబస్ పూర్తి చేసి ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

### -ప్రిన్సిపాళ్ల సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్



**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి :**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని గ్రూప్‌ల తరగతులు సక్రమంగా నిర్వ హిస్తూ, అధ్యాపకులచే సిలబస్ పూర్తి చేయించి విద్యార్థు లకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ ప్రిన్సిపాల్‌లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో రవికుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశా లల ప్రిన్సిపాళ్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రయోగశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి విద్యార్థి ప్రాక్టికల్ తరగతులలో పాల్గొనేలా చూడాల న్నారు. వార్షిక పరీక్షల నిమిత్తం డిసెంబర్‌లోగా సిలబస్ పూర్తి చేయటంతో పాటు ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థు లను సంసిద్ధం చేయాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. అలాగే వృత్తి విద్యాకోర్సులైన ఒకేషనల్ నిర్వహిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఆయా వృత్తి విద్యాకోర్సుల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలను తరచుగా సందర్శించి విద్యార్థులు శిక్షణను పొందటంతో పాటు సక్రమంగా శిక్షణ ఉపయోగించుకునేలా విద్యాబోధన జర గాలని సూచించారు. ప్రతి విద్యార్థి డైరీ నిర్వహణ, నైపుణ్య శిక్షణ పొందిన అంశాలను క్రోడీకరించటంతో పాటు ఫైల్ లను తయారుచేయించాలని ఆదేశించారు. అలాగే ప్రతి జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించడంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వ హించటంతో పాటు వారిని పరీక్షలకు సంసిద్ధం చేసేలా అధ్యాపకులచే కృషి చేయించాలని ప్రిన్సిపాళ్లను జిల్లా ఇంటర్ విద్యాధికారి ఆదేశించారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**జీవితంలోఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని ఎల్లారెడ్డిపేట విద్యాధికారి కృష్ణహరి అన్నారు.శుక్రవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయులు కొడిమ్యాల కుబేరస్వామి పదవీవిరమణ చెందారు.శుక్రవారం ప్రజాప్రతిని ధులు,అధికారులు,అద్యాపక బృందం అభినందన సభను నిర్వహించారు.అంకితభావంతో,నిబద్ధతతో కూడిన ఉపా ద్యాయ వృత్తి చాలగౌరవం పెంచిందని కుబేరస్వామి అన్నారు.క్రమశిక్షణకు మారుపేరుగా విద్యార్థులను మంచి మార్గ నిర్దేశకులుగా పని చేశారని గుండారపు కృష్ణ రెడ్డి,వర్సకృష్ణహరి ఆయనను కొనియాడారు.కార్యక్ర మంలో ఆయనను శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు.పిల్లలు మంచిగా చదువుకుని పాఠశా లకు మంచిపేరు తీసుకురావాలని కుమేరస్వామి సూచిం చారు.కార్యక్రమంలోఎఎంసిసబేరబేగం,నర్సయ్య,గౌస్. గి రిధర్‌రెడ్డి,గ్రామస్థులు విద్యార్థులు తల్లితండ్రులు హాజర య్యా రు. కుబేరస్వామిని అక్షరకుబేరుడుగా తోటి ఉపా ద్యాయులు అందరు వర్ణించారు.

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శిగా భూమయ్య నేత



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** తెలంగాణ చేనేత ఐక్య వేదిక ఠి/184/2023 రాష్ట్ర నూతన కార్యవర్గంలోకి తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శిగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పాత్రికేయులు అంకం భూమయ్య నేత ను నియమించడం జరిగింది. ఈ సంద ర్భంగా తెలంగాణ చేనేత ఐక్యవేదిక అధ్య క్షులు రాపోలు వీర మోహన్ మాట్లాడుతూ జిల్లా తెలం గాణ చేనేత ఐక్యవేదికను జిల్లా వ్యాప్తంగా బలో పేతం చేయడానికి సన్నాహాలు చేయాలని సూచించారు. అలాగే గ్రామ గ్రామానా మండ లాలలో కమిటీలు ఏర్పాటు చేసి పద్మశాలీ ప్రగతి కోసం హక్కుల సాధన కోసం జగిత్యాల జిల్లాలో టెక్స్‌టైల్ పార్కు సాధించే దిశగా ప్రయ త్నాలు చేయాలని అందుకు రాష్ట్ర కమిటీ పూర్తి స్థాయిలో పోరాటానికి సిద్దంగా ఉంటుందని తెలిపారు. అలాగే వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### - ఎపిఎం పద్మ



**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వి నియోగం చేసుకోవాలని ఐకెపి ఎపిఎం పద్మ అన్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చు పేట, హరిపురం, మైదంబండ తోపాటు తదితర గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొను గోలు కేంద్రాలను ఏపిఎం పద్మ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందా లని తెలిపారు. అలాగే రైతులు ప్రభుత్వం ప్రకటించిన నిబంధన మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు చూసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు గణితాన్ని బోధించిన జిల్లా విద్యాధికారి



**ప్రజాపక్షం/ నిజామాబాద్ అర్బన్ :**జిల్లా విద్యాశాధికారి (డీఈఓ) అశోక్ ప్రభుత్వ బాలికల పాఠశాల కసాబ్‌గల్లీలో పదవ తరగతి విద్యార్థినిలకు గణితాన్ని బోధిం చారు. విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా పలు సూచనలు చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా చదవాలని విద్యార్థులకు మార్క్స్ స్కోరింగ్‌లో పాటించాల్సిన పలు సూచనలిచ్చారు. అంతేగాకుండా పదవ తరగతి విద్యార్థినిలు పరీక్షల్లో మంచి స్కోరింగ్ కోసం పలు సూచనలుగావిం చారు. అంతేగాకుండా నగరంలోని జిపిఎస్‌హెచ్‌ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలీస్‌లైన్ పాఠశాలను సంద ర్శించి సంబంధిత పాఠశాల 10 వ తరగతి విద్యార్థినులకు పలు సూచనలు చేశారు.

## రీజినల్ స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన కె.వి.రామారావు



**ప్రజాపక్షం/ రామగిరి:**రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరి యాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో శుక్రవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఆర్.జి3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల మధ్య నిర్వహిస్తున్న రీజినల్ స్థాయి క్రికెట్ పోటీలను ఓ.సి.పి2 ఉపరితల గని మేనేజర్ కె.వి.రామారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వ హించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి రీజియన్ పేరు నిలబె ట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వర రావు, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధి పతి గుర్రం శ్రీహరి, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కె.వి.నరసింహా రెడ్డి, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చదువుతో ఆటు క్రీడల్లోనూ రాణించాలి

**ప్రజాపక్షం / మల్లాపూర్:**యువత చదువుతో పాటు క్రీడలను అల వర్చుకుని రాణించాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారులకు జెర్సీలను అందజేసి క్రీడల పట్ల ముందుకు సాగాలని సూచించారు. ఈయన వెంట పలువురు నాయకులు క్రీడాకారులు ఉన్నారు.

## అంతర్ జాతీయ స్థాయికి ఎంపికైన గురుకుల విద్యార్థి

**ప్రజా పక్షం /వేములవాడ టౌన్:** కరీంనగర్ జిల్లాలో శాతవాహన విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన మహిళా అంతర్ కళాశా లల ఖో ఖో పోటీల్లో తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కళా శాల మహిళా కళాశాల సిరిసిల్ల విద్యార్థి సత్పుతి. సుప్రియ ఉత్తమ ప్రతిభ కనబరిచి అంతర్ జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ పి.దేవిక తెలిపారు. అంతర్ జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి సుప్రియ ను ప్రిన్సిపాల్ పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సి పాల్ కె లావణ్య, ఫిజికల్ డైరెక్టర్ పి.దేవిక మరియు ఇతర అధ్యా పకబృందం శుభాకాంక్షలు తెలిపారు

## జైల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలి...

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:**జగిత్యాల జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో శుక్రవారం డ్రైడే సందర్భంగా జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతిలక్ష్మ ణ్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహిం చారు. జైల్లో పారిశుద్ధ్యం బా గుండేలా చర్యలు తీసుకోవాలన్నారు . శీతాకాలంలో దో మల వల్ల ప్రాణాంతాక డెంగ్యూ చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు వస్తాయని అందువల్ల జైల్లో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని జైల్లో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చిరంజివి, శానిటేషన్ ఇన్స్‌ఫెక్టార్‌లు ఏలు మరియు జైలు శాఖ అధికారులుల తదితరులున్నారు

## ఆచరణతోనే సత్ఫలితాలు సాధ్యం..

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:**నేర్చుకున్న అంశాలను ఆచర ణలో పెడితేనే సత్ఫలితాలు సాధ్యమవుతాయని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ అన్నారు. హార్ట్‌ఫుల్ నెస్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో జగిత్యాల ప్రభుత్వ బాలికల కళాశాలలో ఐదు రోజుల పాటు నిర్వహించిన ధ్యాన శిక్షణ తరగతులు శుక్రవారం ముగిసాయి. మంచాల కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. , శిక్షణా తరగతుల వల్ల తమకు ఏకాగ్రత పెరిగిందని, అవసరం లేని ఆలోచనలను ఒత్తిడిని దూరం చేసుకోవడం ఎలానో తెలిసిం దని బాలికలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ అలియా మాక్సూద్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కొట్టాల తిరుపతిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

**ప్రజాపక్షం/బోధన్:** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష పడిన ఘటన బోధన్ లో చోటుచేసుకుంది. మద్యం తాగి వాహనాలు నడిపినఒక్కరినీ పట్టుకొని సెకండ్‌క్లాస్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరు పర్చారు. విచారణ అనంతరం నిందితుడికి మేజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధించారు.

# అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన కొడాలి కిషోర్



**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వంశీ ఇంటర్నేషనల్ హోటల్లో రాష్ట్ర ట్రస్మ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాల, కళాశాలల నిజామాబాద్ జిల్లా ట్రస్మా అధ్యక్షుడిగా ఎన్నికైన బోధన్ పట్టణంలోని ఇందూర్ హై స్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్ శుక్రవారం జిల్లా నూతన కమిటీ ప్రతినిధులు సభ్యులతో కలిసి ట్రస్మా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బోధన్ మండల జర్నలిస్టులు కొడాలి కిషోర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ హై స్కూల్ కరస్పాండెంట్ దిగంబర్, జర్నలిస్టులు రవి, రాము, విజయ్, సాయిలు, రాజేష్, లక్ష్మణ్, వినాయక్ రాజ్, హైమద్, నవీన్, వినయ్ , శంకర్, దిలీప్, శ్రీను పాల్గొన్నారు.

# వరల్డ్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ వైస్‌చైర్మన్‌గా ఆది



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పెద్దపెల్లి జిల్లా వైస్ చైర్మన్ గా సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామ నివాసి గోదావరిఖని ఓసిపి త్రీ సి హెచ్ పి ఆర్ జి 2 ఐ ఎన్ టి యు సి నాయకుడు ఆది కోటేశ్వరరావును నియమిస్తున్నట్టు నేషనల్ చైర్ మెన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఒకప్రకటనలో తెలిపారు.ఈ మేరకు వరల్డ్ బుక్ అఫ్ రికార్డు సౌత్ ఇండియా చైర్మెన్ డాక్టర్ గంప హన్మగౌడ్, నేషనల్ వైస్ చైర్మెన్ డాక్టర్ తిరుమల రావు, తెలంగాణ స్టేట్ చైర్మెన్ లోయల నర్సింగరావు వైస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ కొంపల్లి లో ని ఓ హోటల్ పెద్దపెల్లి జిల్లా వైస్ చైర్మన్‌గానియామకపత్రాన్నిఅందుకున్నారు .తన నియామకానికి సహకరించిన జాతీయ నాయకత్వానికి రాష్ట్ర నాయకత్వానికి కోటేశ్వరరావుప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతోతనకుఅప్పగించినబాధ్యతకు న్యాయంచేస్తానని కోటేశ్వరరావు అన్నారు.

# సిఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి



**ప్రజాపక్షం/బోధన్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆయన నివాసంలో మాజీ మంత్రి, బోధన్ శాసన సభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి శుక్రవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి, సుదర్శన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, నాగేష్ రెడ్డి, నర్సారెడ్డి పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సివార్షిక పరీక్షల ఫీజు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** తెలంగాణ రాష్ట్రంలో ఎస్ ఎస్ సివార్షిక పరీక్షల ఫీజును చెల్లించాలని ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో పది చదువుతున్న విద్యార్థుల నుంచి వార్షిక పరీక్షల ఫీజు వసూళ్లు చేయాలని ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. నవంబర్ 18వ తేదిలోపు విద్యార్థులు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. రూ.50ఆలస్యరుసుముతో డిసెంబర్ 2వరకు, రూ.200తో డిసెంబర్12,రూ.500ఆలస్య రుసుముతో డిసెంబర్ 21వ తేదివరకుఫీజుచెల్లించొచ్చు.రెగ్యులర్‌విద్యార్థులు రూ.125, మూడు సబ్జెక్టులు, అంతకంటే తక్కువ సబ్జెక్టులు ఫెయిలైన రురూ. 110, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులు ఫెయిలై న వారు రూ. 125, 24వేల కంటే తక్కువ ఇ న్కమ్, 5ఎకరాలకు తక్కువగా భూమి ఉన్న కుటుంబాలకు చెందిన ఎస్‌సి,ఎస్‌టి,వెనకబడిన తరగతుల విద్యార్థులు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని విద్యాశాఖ అధికారులు తెలిపారు

# ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ



**ప్రజాపక్షం/రామగిరి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలను శుక్రవారం కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశయాలకు.. ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. రానున్న కాలంలో మిగతా హామీలను పూర్తి చేసి ప్రజలకు జవాబుదారితనంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు సత్యనారాయణ గౌడ్, భూంపల్లి రాజయ్య, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, బొల్లపల్లి శంకర్ గౌడ్, బొల్లంపల్లి తిరుపతి గౌడ్, మల్యాల మహేష్ గౌడ్, గడ్డం బాపు గౌడ్, ముత్యం తిరుపతి గౌడ్, బొజ్జ రాజసాగర్, నక్క శంకర్, వెంగలి రాజయ్య గౌడ్, బిల్లా కృష్ణ, పంజా సాయిరాం గౌడ్, కమ్మ గోని అనిల్ గౌడ్, మల్యాల నరేష్ గౌడ్, మల్యాల అశోక్ గౌడ్, బోనాల సత్యం, చాట్ల గట్టయ్య, గర్రెపల్లి వెంకటేశం గౌడ్, కొంతం శ్రీనివాస్, పాల్గొన్నారు.

# రైతుల పక్షాన గలమెత్తి ప్రభుత్వాన్ని నిలదీద్దాం

✻ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రభుత్వ హాయంలో రాష్ట్ర రైతాంగం ఎంతో సంతోషంగా ఉండేదని, అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు అందాల్సిన సంక్షేమం అందక దిగులుతో ఉన్నారని రైతుల పక్షాన గళమెత్తి ప్రభుత్వంను నిలదీద్దామని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ నెల 12వ తేదినా కోరుట్ల నుండి జగిత్యాల జిల్లా కేంద్రం వరకు రైతుల కోసం చేపట్టిన పాదయాత్రకు మండలం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చేందుకు ప్రజాప్రతినిధులు కార్యకర్తలతో కార్యాచరణ కార్యక్రమాన్ని రాఘవపేట గ్రామంలోని కళ్యాణమండపంలోచేపట్టారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతులకు రైతు భరోసా పెట్టుబడి సాయం రుణ మాఫీ వంతి పథకాలతో తెలంగాణ రాష్ట్ర రైతాంగం దేశానికి దిక్సూచిగా ఉండేదని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెందాల్సిన పథకాలు పూర్తిగా నిర్విఘ్నం చేయడంతోపాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి ఇబ్బందులను పరిష్కరించేందుకు తాను ఇంతటి మహోత్తర కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ ఎంపిపి కాటిపల్లి సరోజన ఆదిరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు వేంపేట నర్సారెడ్డి, బద్దం అంజిరెడ్డి, నేరేళ్ల మోహన్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ నర్సయ్య, మాజీ వైస్ ఎంపిపి నగేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి దేవర సురేష్ రావు, సీనియర్ నాయకులు డీలర్ మల్లయ్య, బైరి రవికుమార్ యాదవ్, రాకేష్ యాదవ్, కొమ్ముల జీవన్ రెడ్డి, శరత్, రమేష్ రెడ్డి, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు ఆర్థికవృద్ధి సహకార సంఘ ధ్యేయం..

పిఏసిఎస్ చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** దీర్ఘకాలిక ఋణాలకు ఎల్లారెడ్డిపేట వ్యవసాయ సహకార సంఘం 5గురు రైతులకు చెక్కులను రైతు సహకార సంఘం చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి చేతుల మీదుగా చెక్కులు అందించారు.శుక్రవారం మండల కేంద్రంతో పాటు నారయణపూర్,బొప్పాపూర్,వెంకటాపూర్,రాగట్లపల్లి గ్రామానికి చెందిన 48,50,000 రూపాయల చెక్కులు ఐదుగురి రైతులకు అందించారు.వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి పరచడానికి దీర్ఘకాలిక ఋణాలను అందిస్తున్నామని అన్నారు.రైతులు ఆర్థిక స్వావలంబనసాధించాలంటేఅనుబంధఋణాలు డైరి,గొర్రెలు,పట్టుపురుగులు,కోళ్ళపంపకం,బోరుమోటర్,పైప్‌లైన్ ,ట్రాక్టర్,హార్వెస్టర్‌లకు సంబంధించిన ఋణాలను వాడుకోవాలన్నారు.కార్యక్రమంలోసెస్‌డైరక్టర్‌వర్సకృష్ణ, వెంక ట నర్సింహారెడ్డి,ఎల్లయ్య,కిషోర్‌కుమార్,సిబ్బందిరైతులు ఉ న్నారు.

# మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి



**ప్రజాపక్షం /గొల్లపల్లి:** అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ పొందాలంటే రైతులు కెపాసిటర్లు అమర్చుకోవాలని విద్యుత్ శాఖ గొల్లపల్లి ఏడి వరుణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో శుక్రవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలోపొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడి వరుణ్ తమ సిబ్బందితో పొలాలకు వెళ్లి వంగిన విద్యుత్ పోల్స్ ఉన్నాయో గుర్తించి, మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్, మోటార్ల వద్ద రైతులు జాగ్రత్తగా ఉండాలని, లూజ్ కనెక్షన్స్, జాయింట్ వైర్లు చూసుకోని జాగ్రత్తలుపాటించాలని రైతులకు ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సమాచారం అందించాలని సూచించారు. రైతులు పొలాల్లో ఉన్నప్పుడు విద్యుత్ వినియోగంలో తగిన జాగ్రత్తలు తీసుకుని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఏఈ రాకేష్ కుమార్, సెక్షన్ విద్యుత్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# గోదావరిలో నీట మునిగి యువకుడి గల్లంతు



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** వివిరావుపేట గోదావరి నదీ తీరానికి శుభకార్యానికి వచ్చి గోదావరి నదిలో నీట మునిగి యువకుడు గల్లంతైన సంఘటన శుక్రవారం జరిగింది. స్థానిక వివరాల ప్రకారం రాయికల్ మం డలం అయోధ్య గ్రామానికి చెందిన పాకాల శ్రీధర్(17) యువకుడు స్నానానికి గోదావరి నదిలో దిగగా, ఈత రాక నీటిలోమునిగి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో గల్లంతైన యువకుడి కోసం సహాయక చర్యలు చేపట్టారు. ఎంత వెతికినా గల్లంతైన యువకుడి ఆచూకీ లభించనట్లు సమాచారం. శుభకార్యానికి వచ్చి గోదావరి నీటిలో యువకుడు శ్రీవర్ధన్ గల్లంతవడంతో విషాధ చాయలు అలుముకున్నాయి.

# ఆర్‌టిసి కార్గో సేవలు ప్రజలు వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/రామకృష్ణాపూర్:** ఆర్‌టిసి కార్గో సేవలను రామకృష్ణాపూర్ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల ఆర్‌టిసి డిపో మేనేజర్ మహేశ్వర్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా రామృకృష్ణాపూర్ పట్టణంలోని రామాలయం చౌరస్తాలో గల రాజరాజేశ్వరి హార్డ్ వేర్ షాప్ వద్ద ఆర్‌టిసి కార్గో సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ వస్తువు మీది బాధ్యత మాది అని, మీరు పంపే వస్తువులు సురక్షితంగా, వేగవంతంగా గమ్యానికి పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి కార్గో ఆదిలాబాద్, నిజామాబాద్, మేనేజర్ పాల్, ఇంచార్జ్ రమేష్, అశోక్ రావు, ఆర్‌కెపి సెంటర్ ఇంచార్జ్ సుదర్శన్ గౌడ్, సునీల్ పాలుగోన్నారు

# శ్రీచైతన్య పాఠశాలల చైర్మన్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/మంచిర్యాల:** అంతులేని సంపద విద్య అని, విద్య అందరికీ అందాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు ఏ ర్పాటు చేసి లక్షల మంది విద్యార్థులకు విద్యను అందిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ ఝాన్సీ లక్ష్మి బాయ్ జన్మదిన వేడుకలను మంచిర్యాలలో ఘనంగా నిర్వహించడం గర్వంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ జోబిన్ అన్నారు. పాఠశాల చైర్మన్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పాఠశాల డీన్ రాజ్ కుమార్, ఇంచార్జిలు, విద్యార్థులతో కలిసి రోగులకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పాఠశాల చైర్మన్ ఝాన్సీ లక్ష్మి బాయ్ జీవితంఎందరికోఆదర్శంఅని,ఆమెఆశయంగొప్పదనితెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ పి ఇటి రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల సేవా కార్యక్రమాలు

## పొలంలో సిఎం రేవంత్ ముఖచిత్రంతో నాటు వేసిన ఎమ్మెల్యే




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని శుక్రవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని పలుచోట్ల వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే,కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్.కవ్వంపలి సత్యనారాయణ హాజరై సుడాచైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తుమల్లేశం, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ తదితరులతో కలిసి బర్త్‌డే కేకును కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం నగరంలోని ఇందిరాచౌక్ వద్ద నగర కాంగ్రెస్ ఆద్వర్యంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ఆద్వర్యంలో కేక్ కట్ చేశారు. సిఎస్ఐ వెస్లీ చర్చిలో టిపిసిసి మాజీ ఆర్గనైజింగ సెక్రటరీ ముల్కల ప్రవీణ్ ఆద్వర్యంలో కేక్ కట్ చేశారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం ఆద్వర్యంలో గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చైర్మన్ సత్తు మల్లేశం, సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి తాజుద్దీన్ ఆద్వర్యంలో నగరంలోని కరీముల్లాషా దర్గాలో పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆకుల ఉదయ్ ఆద్వర్యంలో హౌజింగ్ బోర్డులోని వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పురుమల్ల శ్రీనివాస్, ఆకుల ప్రకాష్ పాల్గొని కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. అనంతరం కవ్వంపల్లి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి అన్నీ తానై నడిపించి 2023లో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు వాటిని అమలుపరిచేందుకు సంకల్పదీక్షతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2 నెలల క్రితం నుంచి తన వ్యవసాయ క్షేత్రంలో వరి నాటుతో రేవంత్‌రెడ్డి ముఖ చిత్రం వచ్చేలా బంగారు గులాబీ వంగడంతో సాగు చేసి తన అభిమానాన్ని కవ్వంపల్లి చాటుకుని ఆ చాయా చిత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.టిపిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ ఆద్వర్యంలో కార్ఖానా గడ్డలోని వృద్ధులు, వికలాంగుల ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు, వైద్యుల అంజన్ కుమార్, నాత శ్రీనివాస్, ఆమేర్, రోళ్ల సతీష్, వాసి ఇమ్రాన్, సర్వర్ ఖాన్, అజీజ్, ఖాన్, పాషా తదితరులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కొరివి అరుణ్ కుమార్, మడుపు మోహన్, శ్రావణ్ నాయక్, పురం రాజేశం, చర్ల పద్మ, లింగంపల్లి బాబు, అబ్దుల్ రహమాన్, గడ్డం విలాస్‌రెడ్డి, కల్వల రాంచందర్, అర్ష మల్లేశం, ఆకారపు భాస్కర్‌రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పడిశెట్టి భూమయ్య, నాగుల సతీష్, వంగల విద్యాసాగర్, బొబ్బిలి విక్టర్, నవాజ్, ముక్కభాస్కర్, ములకల ప్రవీణ్, కుర్ర పోచయ్య, వెన్నం రజిత, స్వప్న శ్రీ, సిహెచ్ తిరుపతి, పత్తెం మోహన్, సలీం, మహాలక్ష్మి తదితరులున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం/ తాండూర్:**తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని తాండూర్ పోలీస్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా పట్టుకున్నట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. బోయపల్లి బోర్డు గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి తన ఆటోలో మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా తాండూర్ ఐబిలో పట్టుకోవడం జరిగిందని, వెంటనే ఆటోను పోలీస్ స్టేషన్‌కు తరలించి బియ్యాన్ని స్వాధీనం చేసుకుని శ్రీనివాస్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అందించాలి

## విద్యాధికారి ప్రణీత..



**ప్రజాపక్షం/తలమడుగు** :ప్రతి విద్యార్థి ప్రశ్నలకు సమాధానం చెప్పే విధంగా ఉండాలని జిల్లా విద్యాధికారి ప్రణీత కోరారు.శుక్రవారం మండలంలోని కజ్జర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పరీక్షల సమయం సమీపిస్తున్నందున విద్యార్థులు సమయని వృధా చేయకుండాకష్టపడి చదువుకొని వందశాతం ఉత్తీర్ణత సాధించాలని అదేవిధంగా విద్యార్థులు ప్రతి సబ్జెక్టులోను ప్రశ్నలకు సమాధానాలు చెప్పే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ప్రతి పాఠశాలలో 100 శాతం విద్యార్థులు పాఠశాలకు హాజరుకావాలని సూచించారు.అదేవిధంగా ప్రతి పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు..అదేవిధంగా పాఠశాలలో అమలవుతున్నా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి రుచి చూశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాఠశాల య ఉపాధ్యాయుడు,రవికుమార్ ఉపాధ్యాయులువిద్యార్థులురైతులుపాల్గొన్నారు.

# ప్రాథమిక స్థాయిలోనే పఠన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి..

**ప్రజాపక్షం/లక్ష్మణచందా** :మండలంలోని రాచాపూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మండల విద్యాధికారి అశోక్ వర్మ ఆదర్శ గ్రంథాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ప్రాథమిక స్థాయిలోనే పఠన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.విద్యార్థులందరూ ప్రతిరోజు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని,పుస్తకాల ద్వారా ఎంతో జ్ఞానాన్ని సమకూర్చుకోవచ్చని,విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకునే లా ఉపాధ్యాయులు సహకరించాలని వారిని ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ దిలీప్,రూమ్ టు రీడ్ కోఆర్డినేటర్ గోవర్ధన్ నాయుడు,లక్ష్మణచందా ప్రధానోపాధ్యాయుడు రాజు నాయక్,జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు అశోక్ కుమార్,సి.ఆర్.సి సుధాకర్,గ్రామ కార్యదర్శి ముడపెల్లి శైలజ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్టడీ అవర్‌ను పరిశీలించిన జిల్లా మాధ్యమిక విద్యాధికారి

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్** :మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున కళాశాలలో నిర్వహిస్తున్న స్టడీ ఆవవ్ తో పాటు,వోకేషన్ విద్యార్థులు దిలావార్‌పూర్ వ్యవసాయ అధికారి కార్యాలయంలో,దక్కన్ గ్రామీణ బ్యాంకులో ఓజెటీ జాబ్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ లో పాల్గొన్నా.వారిని జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరుశురామ్ గారు పర్యవేక్షణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వార్షిక పరీక్షల ఫీజు గడువు తేదీ నవంబర్ 26 అని అందరు విద్యార్థులు సకాలంలో పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు.ప్రతి విద్యార్థి ముఖ్యమైన ప్రశ్నలకు నోట్స్ తయారు చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురామ్,కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన,అధ్యాపకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థిని ఎంపిక



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**కరీంనగర్‌లోని స్థానిక కొత్తపల్లిలోగల అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాల విధ్యార్థిని ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యింది. ఈ సంధర్బంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి విధ్యార్థినిని ప్రత్యేకంగా అభినందించి మాట్లాడారు. అదే విధంగా పాఠశాలలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వివిధ స్థాయిలలో నిర్వహింపబడే క్రీడా పోటీలకు ఎంపిక చేస్తూ ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించినటువంటి ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి బాల బాలికల కబడ్డీ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి కె.వందన (10వ) అత్యుత్తమ ప్రదర్శనతో రాష్ట్రస్థాయిలో పతకం సాధించడమే కాకుండా త్వరలో మధ్య ప్రదేశ్‌లో నిర్వహించేటువంటి ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించడం చాలా గొప్ప విషయమని చెప్పారు. కార్యక్రమంలోపాఠశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొని శుభాభినందనలు తెలిపారు.

# డిఆర్‌ఓ గా ఆర్‌డిఓ రత్న కళ్యాణి..

**ప్రజపక్షం/ నిర్మల్ రూరల్** :నిర్మల్ జిల్లా ఇన్చార్జి డిఆర్ఓ గా ఆర్‌డిఓ రత్నకళ్యాణి శుక్రవారం రోజు బాధ్యతలు స్వీకరించారు.ఇదివరకు ఇక్కడ డిఆర్‌ఓగా పనిచేసిన భుజంగరావు సాధారణ బదలీలలో భాగంగా ఖమ్మం జిల్లాకు బదిలీ కాగా జిల్లా డిఆర్ఓకాలీ ఏర్పడింది.దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో రత్న కళ్యాణి ఇన్చార్జి డిఆర్‌ఓగా విధులు నిర్వర్తించనున్నారు.

# విద్యార్థుల అస్వస్థతకు కారణమైన వారిని సస్పెండ్ చేయాలి

## పలు ప్రజా సంఘాల నాయకుల డిమాండ్



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:**బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల అస్వస్థతకు కారణమైన వారిని సస్పెండ్ చేయాలని పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల నాయకులు స్థానికంగా ఏర్పాటు చేసిన రౌండ్ టేండ్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో గత వారం రోజుల కిందట ఫుడ్ పాయిజన్ తో దాదాపు 50 మంది విద్యార్థినీలు అస్వస్థకు గురి కావడం జరిగిందని, దాదాపు 15 మంది విద్యార్థులు తీవ్ర అనారోగ్యం బారినపడగా నలుగురి విద్యార్థినీల పరిస్థితి విషమంగా మారిందని, వారిని హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారన్నారు. ఈ ఘటనపై నేటికీ జిల్లా కలెక్టర్, గిరిజన శాఖ కమిషనర్ బాధ్యులపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. పర్యవేక్షణ చేయాల్సిన ఉన్నతాధికారులైన డిటిడిఒ, ఎటిడిఒ నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన చోటుచేసుకుందని ఆరోపించారు. వీరితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రజా సంఘాల నాయకులు తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూపునార్ రమేష్, ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్, టిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి శనిగారపు మల్లేష్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి, జిల్లాలోని విద్యార్థి యువజన ప్రజాసంఘాలు పాల్గొన్నారు.

# సింగరేణికి రావలసిన విద్యుత్, బొగ్గు బకాయిలను వెంటనే చెల్లించాలి



**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్** :రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణికి రావలసిన విద్యుత్, బొగ్గు బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలి బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీరాంపూర్ లోని ఎస్ఆర్పి3 గనిలో బిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ద్వార సమావేశంలో ముఖ్య అతిథులుగా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి యతపతి సారంగపాణి పాల్గొని ప్రసంగించారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించుటకు నిరంతరం ఉద్యమిస్తున్న సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) కృషిని గుర్తించాలని కోరారు. సంస్థకు రావలసిన బకాయిలను చెల్లించడం ద్వారా ఆర్థిక అభివృద్ధి, సింగరేణి కార్మికుల సంక్షేమం, రక్షణ చర్యలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. సంస్థ ఆర్థిక నిధుల దుర్వినియోగం, నిధుల మళ్లింపు చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ యూనియన్ల నుండి వచ్చిన వారికి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు నాతాడి శ్రీధర్ రెడ్డి, ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్, జాయింట్ సెక్రెటరీ బొంపల్లి రమేష్, పిట్ కార్యదర్శి పిట్ కార్యదర్శి కాంపల్లి తిరుపతి, ట్రెజరర్ గూడ శ్రీకాంత్, మహేందర్, శ్రీధర్, తిరుపతి, రామకృష్ణ పాల్గొన్నారు

# దిశ నామినేటేట్ సభ్యుడిగా రాంటెంకి



**ప్రజాపక్షం /చెన్నూర్** :జిల్లా డెవలప్మెంట్ కోఆర్డినేషన్ మానిటరీ కమిటీ దిశ నామినేట్ సభ్యునిగా చెన్నూర్ పట్టణం లోని సాయినగర్ కు చెందిన రాంటెంకి పోచం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆయనకు శాలువ కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం రాంటెంకి పోచం మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా డెవలప్మెంట్ కోఆర్డినేషన్ మానిటరీ దిశ కమిటీ సభ్యునిగా నియమించి నందుకు పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణకు, చెన్నూర్ ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు పోరాటాలు ఆగవు..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :ఏఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా సమితి సమావేశంలోని జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా కన్వీనర్ కైలాష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగా సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా తయారయ్యిందని,గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థ భ్రష్టుపట్టించింది.విద్యార్థుల సమస్యల పరిష్కరం చేయడంలో వైఫల్యం చెందిన విషయాలను కాంగ్రెస్ పార్టీ ఆసరాగా తీసుకొని ఎన్నికల సమయంలో,వివిధ సందర్భాల్లో మేము అధికారంలోకి వస్తే సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తాం అని కాంగ్రెస్ నాయకులు చెప్పడం జరిగింది.విద్యార్థి యువత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీవ్రమైన కృషి చేసారు.ఎట్టకేలకు కాంగ్రెస్ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారు.విద్యాశాఖ కూడా ముఖ్యమంత్రి దగ్గరే పెట్టుకున్నారు.కానీ అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తి అవుతున్న కూడా విద్యారంగంలో ఉన్న సమస్యలపై ఇంతవరకు ఒక్క సమీక్ష సమావేశం కూడా నిర్వహించని పరిస్థితిలో ఉన్నారు.ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు.గురుకులాల్లో ఉన్న విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురైతున్నారు.అద్దెభవనాలలో కొనసాగుతున్న వాటికి ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో వారు వాటికీ తాళాలు వేయడం జరిగింది.విద్యార్థులు స్వచ్ఛందంగా ధర్నాలు,రాస్తారోకోలు నిర్వహిస్తున్న అధికారులో చలనం కూడా లేదని,సాంఘిక,సంక్షేమ హాస్టళ్లో ఉన్న సమస్యలు పరిష్కారం చూపకపోవడం,రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు 7,800 కోట్లు బకాయిలు మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు.తమ కోర్సులు పూర్తి అయినా కూడా కళాశాల యాజమాన్యాలు తమ యొక్క ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో వారు ఉన్నత చదువులకు,ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు.కావున రేవంత్ రెడ్డి తక్షణమే విద్యారంగంపై సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కారం చేయాలని తెలియజేయడం జరిగింది.లేని పక్షంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కైలాష్ జిల్లా నాయకులు ప్రవీణ్,మహేష్,కిరణ్,యేగేష్,తరుణ్ ,శివ పాల్గొన్నారు.

# హమాలీ పనులు కల్పించాలని ఆందోళన



ప్రజాపక్షం/శంకరపట్నం:హమాలీ పనులు కల్పించాలని శంకరపట్నం మండలం మొలంగూర్ గోదాం ముందు శుక్రవారం ఆందోళన చేశారు. మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన రెండు బ్యాచ్ల హమాలీలు మెట్టుపల్లి సహకార సంఘం పరిధిలోని మొలంగూర్, నల్ల వెంకయ్యపల్లె , గుడాటిపల్లె గ్రామంలో కాంటలు వేస్తున్న ఓ బ్యాచ్ సరిపడ ధాన్యం లేకపోవడంతో తాము మొలంగూర్ గ్రామంలో కాంటలు వేసేందుకు పనులు కల్పించాలని గోదాం ముందు బైఠాయించారు. ఒకే బ్యాచ్కు పనులు కల్పించకుండా రెండు బ్యాచ్లకు పనులు కల్పించాలని ఆందోళన చేయడంతో సమాచారం అందుకున్న సహకార సంఘం చైర్మన్ సంజీవరెడ్డి చర్చలు జరిపి రెండు బ్యాచ్లకు పనులు కల్పించేందుకు ఒక రోజు అవకాశం ఇవ్వాలని చైర్మన్ సంజీవరెడ్డి సూచించారు. అయినా గన్నీ సంచులు ఇవ్వకుండా గోదాం ముందు నిరసన కొనసాగించగా ఈ విషయమై చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ రెండు బ్యాచ్లకు పనులు కల్పించేందుకు శనివారం చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు.

# సిఎం ప్రజా జీవితం యువకులకు ఆదర్శం



ప్రజాపక్షం/తానూర్ :అంచెలంచెలుగా ఎదిగిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా జీవితం యువకులకు ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హెచ్ పుండ్లిక్ అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంలో ఆయన ప్రాత పోషించారని కొనియాడారు.శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,సీఎం జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారని,కుల గణన చేపట్టి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాదవ్ మాధవ్ రావ్ పటేల్,మాజీ ఎంపీటీసీ సురేష్ పటేల్,సదాశివ్ పటేల్,సొసైటీ డైరెక్టర్ గోవింద్ పటేల్,చంద్రకాంత్ యాదవ్,షేక్ సాజిత్,పవార్ అంబదాస్, ధర్మేందర్,సత్తార్,ఫుర్ఖాన్,సాయినాథ్, అక్బర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యం : రావుల గంగారెడ్డి



ప్రజాపక్షం/ముథోల్ :రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రావుల గంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని శివాలయం నుండి గాంధీచౌక్ వరకు దాదాపు 300 మీటర్ల రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి రోడ్డు నిర్మాణానికి 40 లక్షల నిధులను మంజూరు చేయడం చూస్తున్న మండల వాసుల కల నెరవేరనున్నదని పేర్కొన్నారు.ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలను మానుకుని అభివృద్ధికి సహకరించాలని కోరారు.మరి కొందరు రైతులకు మాఫీ చేయనున్న ఋణం సైతం త్వరలోనే మాఫీ అవుతదని,అదే విధంగా పెట్టు బడి సహాయం సైతం ఈ నెలాఖరు వరకు రైతుల ఖాతాలో జమకానున్నదని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కుల గణనతో సైతం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం అందనుందని వెల్లడించారు.రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంలో కృషి చేసిన మంత్రి సీతక్క నియోజకవర్గ ఇంచార్జ్ నారాయణ రావు పటేల్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గోవింద్ పటేల్,పల్లోల నాగేష్,ప్రేమ్నాథ్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్అధ్యక్షుడురావులశ్రీనివాస్,అజీజ్,కిషన్ పటేల్, ఇజాజుద్దీన్,వెంకటి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తెమట్టెలు అందజేత

ప్రజాపక్షం/చిగురుమామిడి:పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా కరీంనగర్ డెయిరీ నిరంతరం పనిచేస్తుందని నవాబుపేట పాలకేంద్రం అధ్యక్షుడు ఠాగూర్ నరేందర్సింగ్ తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో కళ్యాణమస్తు పథకంలో భాగంగా కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారుడు గుల్ల లత మొండయ్య ముదిరాజ్ల కూతురు సౌజన్య వివాహానికి శుక్రవారం పుస్తెమట్టెలను పాలకేంద్రం సభ్యులు అందజేశారు. పుస్తెమట్టెలు అందజేసిన వారిలో రూట్ సూపర్వైజర్ సీత రవి, పాలకేంద్రం అధ్యక్షుడు ఠాకూర్ నరేందర్సింగ్, డైరెక్టర్లు గుల్ల రవి, పోతరవేణి రాజయ్య, గుల్ల నాగరాజు, కాసావేణి రాజయ్య, సంది రాములు, మర్రి బాలయ్య, మర్రి ఐలయ్య, మంద రవీందర్, దండి చంద్రయ్య, సెక్రటరీ కుమ్మం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలోని స్టడీ అవర్ పరిశీలన



ప్రజాపక్షం/దిలావర్పూర్ :మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున కళాశాలలో నిర్వహిస్తున్న స్టడీ అవవ్ తో పాటు,వోకేషన్ విద్యార్థులు దిలావార్పూర్ వ్యవసాయ అధికారి కార్యాలయంలో,దక్కన్ గ్రామీణ బ్యాంకులో ఓజెటీ జాబ్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ లో పాల్గొన్నా,వారిని జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురామ్ గారు పర్యవేక్షణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వార్షిక పరీక్షల ఫీజు గడువు తేదీ నవంబర్ 26 అని అందరు విద్యార్థులు సకాలంలో పరీక్ష ఫీజు చెల్లించాలని,పబ్లిక్ పరీక్షల కోసం ఈ స్టడీ ఆవర్ సద్వినియోగం చేసుకోవాలని ఉత్తమ ఫలితాలు సాధించి మీ తల్లిదండ్రులకు,కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొనిరావాలని సూచించారు.ప్రతి విద్యార్థి ముఖ్యమైన ప్రశ్నలకు నోట్స్ తయారు చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురామ్,కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన,అధ్యాపకులు పాల్గొన్నారు.

# రెండవ ఎఎన్ఎంల మహాసభ

ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :రెండవ ఎఎన్ఎంల మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాసభలకు సంబంధించిన గోడ ప్రతులను రెండవ ఎఎన్ఎం లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17న రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఎలైట్ హోటల్లో జరిగే తెలంగాణ రాష్ట్ర నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న రెండవ ఎఎన్ఎంల ప్రథమ మహాసభను జయప్రదం చేయాలన్నారు. ఈ మాహసభల్లో రెండవ ఎఎన్ఎంలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు రచించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి కుమురం భీం జిల్లా ప్రెసిడెంట్ టి.దివాకర్, రెండవ ఎఎన్ఎం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుణ్యవతి, జాయింట్ సెక్రటరీలు భూదేవి, వసంత, లక్ష్మీ, మీర, గీత, యశోద తదితరులు పాల్గొన్నారు.

# బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాపక్షం/జమ్మికుంట:ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి జన్మదినం సందర్భంగా ముస్లింల ప్రముఖ పుణ్యక్షేత్రం బిజిగిరి షరీఫ్ దర్గాలో శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గ మైనార్టీ నాయకుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్ ఆధ్వర్యంలో దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై, హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి, హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావలి రహమతుల్లాహ్ అలై సమాధులకు చాదర్లు సమర్పించి ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో నూరేళ్ల జీవించి దేశంలోనే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుంచాలని కోరుకున్నారు. బడుగు బలహీన వర్గాలకు మరిన్ని సేవలు చేయాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో బిజిగిరి షరీఫ్ మత గురువులు మౌలానా గులామ్ యాసిన్ సాహబ్, ఖాజా పాషా సాహబ్తో పాటు దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్ దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, జమ్మికుంట మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అలీ షరీఫ్, అజ్మత్, అబ్బాస్, సర్వర్, గౌస్, సాదిక్, ఫక్రుద్దీన్, అల్తాఫ్, ఇమ్రాన్ తదితరులున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం అక్కడికక్కడే యువకుడి మృతి



ప్రజాపక్షం/జమ్మికుంట: జమ్మికుంట మండలం నాగంపేట గ్రామ శివారులో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన చెంచు రమేష్, అతని స్నేహితుడు జమ్మికుంట వచ్చి తిరిగి స్వగ్రామం వెళ్లే క్రమంలో నాగంపేట గ్రామం వద్ద ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న టాటా ఏసీ వాహనాన్ని ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. చెంచు రమేష్ అనే యువకుడు సంఘటన స్థలంలోనే మృతి చెందగా అతిని స్నేహితుడికి తీవ్ర గాయాలు కావడంతో అతనిని అంబులెన్స్లో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# టిపిసిసి చీఫ్ను కలిసిన అల్ఫోర్స్ నరేందర్రెడ్డి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ను హైదరాబాద్లోని ఆయన నివాసంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి , అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.నరేందర్రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగాపుష్పగుచ్ఛం అందించి ఆత్మీయ సన్మానం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిణామాలు, రాజకీయ పరిస్థితులుఅంశాలపైచర్చించుకున్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి ఎంపిక



ప్రజాపక్షం/రామడుగు:మండలంలోని గోపాల్రావు పేట అల్ఫోర్స్ పాఠశాలకు చెందిన కె.శ్రీ వైష్ణవి (9వ) చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక య్యింది. గత అక్టోబర్ నెల గోదావరిఖనిలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కరాటే పోటీలో అండర్ 17 విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో కొద్ది రోజుల్లో పెద్దపల్లి జిల్లాల్లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/శంకరపట్నం:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన సంధర్భంగా శంకరపట్నం మండలం కేశవపట్నంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి రేవంత్‌రెడ్డి పాలన చేస్తున్నాడని టిపిసిసి సభ్యుడు, మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఆరు సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఒక్కక్కటీ విడతలవారీగా అమలు చేస్తుందని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మత్స్యగిరీంద్ర స్వామి చైర్మన్ మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, బిసి సెల్ మండల అధ్యక్షుడు నాంపల్లి తిరుపతి, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు సదానందం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఇల్లందకుంట:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంగిలె రామారావు, ఎక్కటి సంజీవరెడ్డి, పెద్ది కుమార్, గూడెపు సారంగపాణి, రవీందర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**నిజాంసాగర్:** మహ్మద్‌నగర్ మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సదర్భంగా మండల అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమం కోరి నిత్యం కృషి చేస్తున్న వ్యక్తి రేవంత్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ మండల అధ్యక్షులు సవాయిసింగ్, టీపీసీసీ డెలిగేట్ నాగభూషన్, మైనార్టీ అధ్యక్షుడు ఖాలెక్, లోక్యా నాయక్, ఆకాష్, గంగి రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, రఫి, మోయిన్, కిష్టయ్య, హన్మండ్లు, సాయాగౌడ్, మోతిలాల్, గోపి, భూమాగౌడ్, మోహన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**నిజామాబాద్ ప్రతినిధి :** సిఎం రేవంత్‌రెడ్డి 55వ పుట్టిన రోజు సందర్భంగా ధర్పల్లి మండల కేంద్రంలో గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్, సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలతో కలిసి శుక్రవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి, బాణసంచా కాల్చి మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి సిఎం పదవీ బాధ్యతలు స్వీకరించారు. 11 నెలల్లోనే రాష్ట్రంలోని ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేవాడని సమర్ధవంతమైన ధైర్యమైన నాయకుడన్నారు. ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిఎం రేవంత్‌రెడ్డి ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవ చేయాలన్నారు. కార్యక్రమంలో చెలిమెల నర్సయ్య, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, చెలిమెల శ్రీనివాస్, మిట్టాపల్లి గంగారెడ్డి, సుభాష్, అనిల్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవాబుపేటలో సిఎం జన్మదిన వేడుకలు




**ప్రజాపక్షం/చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్‌రెడ్డి ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్ర ప్రజలకు దగ్గరగా పరిపాలన చేయాలని వారు కోరారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలపై సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదలు, రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను అమలు చేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామశాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ నరేందర్‌సింగ్, సింగిల్ విండో డైరెక్టర్ కూతరు రవీందర్‌రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ బోయిని వేణుగోపాల్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కొక్కిస శ్రీనివాస్, మండల యూత్ నాయకులు గొట్టె రఘుబాబు, వరకోలు సంతోష్, యూత్ అధ్యక్షులు ఠాకూర్ రాణా ప్రతాప్‌సింగ్, తాజా మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, మాజీ వార్డు మెంబర్ మాడ శ్రీనివాస్, విజాక్ కన్వీనర్ కంది నాగరాజు, పిల్లి కొమురయ్య, నార్లపురం మల్లేశం, కాసిం, పిల్లి వెంకటేశం, పిల్లి స్వామి, గుళ్ల రాజు, మ్యాకల రాజేందర్, కంది వేణు, సంది వెంకటరెడ్డి తదితరులున్నారు.

# యువతి,యువకులు,ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/తానూర్ :** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ 2025 ప్రకారం అర్హత తేది 01/01/2025 నాటికి(18) సంవత్సరములు నిండిన యువతి యువకులు ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తాసిల్దార్ లింగమూర్తి,ఎంపీడీఓ అబ్దుల్ సమద్,తెలిపారు.అనంతరం పాఠశాల విద్యార్థులతో శుక్రవారం మండల కేంద్రంలో ప్రధాన విధుల గుండా,ఓటర్ నమోదు,ఓటర్ సవరణ,పై అవగాహన ర్యాలీని నిర్వహించారు.తేదీ 28/11/2025 లోగా 18 సంవత్సరాలు నిండుతున్న యువతి,యువకులు ఫారం 6 ద్వారా నమోదు చేసుకోగలరాని,ప్రస్తుత ఓటర్ల జాబితాలో పేర్లు నమోదై ఉండి వివాహరీత్యా,శాశ్వతంగా వలస వెళ్ళినవారు,తమ పేర్లను తొలగించుకొనుటకు ఫారం7 సమర్పించగలరు.అదేవిధంగా ప్రస్తుత ఓటర్ల జాబితాలో పేర్లు నమోదై ఉండి అట్టి పేర్లులోగాని,చిరునామాలోగాని మార్పులు చేర్పులు చేసుకోదలచినవారు.010 ముధోల్ అసెంబ్లీ నియోజకవర్గంలోనే ఒక పోలింగ్ స్టేషన్ నుండి మండలం నుండి ఇతర పోలింగ్ కేంద్రంనకు మండలంనకు తమ పేర్లను నమోదు చేయదలచున్నవారు నిర్ణీత ఫారం 8 ద్వారా క్లైయిమ్స్ సమర్పించగలరని,తేదీ 09,10 నవంబర్ 2024 (2) దినాలు స్పెషల్ కంపెయిన్ డేస్ నందు సంబంధిత పోలింగ్ కేంద్రంల వద్ద బూత్ లెవెల్ అధికారులు(బిఎల్ఓ)క్లెయిమ్స్ ఫారం తీసుకొనుటకు ఉదయం 10.00 నుండి సాయంత్రం 5.00 వరకు అందుబాటులో ఉంటారని,అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల అధికారి శ్రీనివాస్,ఎంపీవో నసురుద్దీన్,ప్రధానోపాధ్యాయుడు తాలోడ్ సాయిబాబు,పంచాయతీ కార్యదర్శి జాదవ్ జాలం సింగ్,సాయికుమార్,గ్రామస్తులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఆహ్వానం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో ఈ నెల 10న నిర్వహించబోయే నూతన కోర్టు భవన నిర్మాణ భూమి పూజకు ముఖ్య అతిధిగా రావాల్సిందిగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదేకు కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమతో పాటు కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పివి రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్‌రెడ్డి, కార్యదర్శి బీమా సాహెబ్, సీనియర్ కార్యవర్గ సభ్యులు సుంకె దేవకిషన్ తదితరులు ఆహ్వాన పత్రం అందజేశారు. అనంతరం హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి కె.లక్ష్మణ్, హైకోర్టు న్యాయమూర్తులు టి.వినోద్‌కుమార్, బి.విజయ్ సేన్‌రెడ్డి, శ్రావణ్ కుమార్, ఇ.వి వేణుగోపాల్, పుల్ల కార్తీక్, శ్రీనివాసరావులకు ఆహ్వాన పత్రిక అందజేశారు. నూతన జిల్లా కోర్టు భవన నిర్మాణ భూమి పూజతో పాటు ఎస్ఆర్ఆర్ కాలేజీ ఎదురుగా న్యాయమూర్తుల నూతన నివాస సముదాయానికి భూమి పూజ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# ఏరియా స్థాయి స్ట్రక్చర్ మీటింగ్ ఏర్పాటుకు డిమాండ్

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి ఏరియాలోని సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏరియా స్థాయి స్ట్రక్చర్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎఐటియుసి నాయకులు ఏరియా జిఎంకు వినతి పత్రం అంజేశారు. ఈ సందర్భంగా ఎఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్‌కెపి ఏరియా హాస్పిటల్‌లో కెకె 1 డిస్పెన్సరీలో డాక్టర్ల కొరత ఉండటం వలన సరైన వైద్య సదుపాయం లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, కెకె ఒసి నందు ఇల్లు ఉన్న కార్మికులకు హెచ్ఆర్ఎ చెల్లించకపోవడం, సింగరేణి క్వార్టర్లలో ఇల్లీగల్ గా ప్రైవేట్ వ్యక్తులు ఉండడం వలన సౌకర్యం ఉన్న మంచి క్వార్టర్‌లు కార్మికులకు అందక అన్యాయం జరగడం లాంటి తదితర 15 డిమాండ్లతో స్ట్రక్చర్ మీటింగ్ ఏర్పాటు చేయాలని విన్నవించగా ఈనెల చివరిలో మీటింగ్ ఏర్పాటు చేస్తామని జిఎం సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు..

# జోనల్ క్రీడోత్సవాలకు సకల ఏర్పాట్లు..



**ప్రజాపక్షం/ముధోల్ :** మండల కేంద్రమైన ముధోల్ లోని బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో ఈ నెల 11 నుండి నిర్వహించే జోనల్ క్రీడోత్సవాలకు సకల ఏర్పాటు చేస్తున్నామని స్థానిక గురుకుల ప్రధానోపాధ్యాయులు చల్లా నర్సింహారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జోనల్ పరిధిలోని ఆదిలాబాద్,నిజామాబాద్,నిర్మల్,జగిత్యాల్,కామారెడ్డి జిల్లాల అండర్ 14,17,19 విభాగాల్లోని బాలుర కబడీ,ఖోఖో,వాలీబాల్,హ్యాండ్ బాల్,చెస్,క్యారం,అత్లేటిక్స్ పోటీలు ఉంటాయని తెలిపారు.12 గురుకుల పాఠశాలలకు చెందిన 1020 మంది క్రీడాకారులు పోటిల్లో పాల్గొంటారని వెల్లడించారు.ప్రశాంత వాతావరణంలో క్రీడలు నిర్వహించేందుకు ఉన్నతధికారులతో సర్వం సిద్ధం చేశామన్నారు.

# సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన..

**ప్రజాపక్షం/కుంటాల :** మండల కేంద్రం కుంటాల లో శుక్రవారం సృజన విద్యా నిలయం పాఠశాల ఆవరణలో గణపతి,చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.వేద పండితులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి(భీమవరం) అర్చకుల బృందం ఆధ్వర్యంలో సంకల్పం,నిత్య పూజ,హావనం,ప్రాణ ప్రతిష్ట హోమం,విగ్రహ ప్రతిష్ట,యంత్ర ప్రతిష్ట,పూర్ణాహుతి,కుంభ ప్రోక్షణ,బలి ప్రథమ ఆరాధన,వేద ఆశీర్వచనం తదితర పూజారి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కొత్తకాపు గంగన్న మాట్లాడుతూ.పాఠశాల ఆవరణలో శ్రీ సరస్వతి దేవి విగ్రహం నెలకోల్పడంతో విద్యార్థుల పై సరస్వతి అమ్మవారి కృప కటాక్షాలు పిల్లలపై ఉండాలని,బాగా చదవాలని,విద్య వంతులు కావాలని,పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.అనంతరం భక్తులకు అన్నధానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యుడు చింతపండు రవికుమార్. .సృజన,విజయ్,సునంద,అర్చకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం..

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** ఆదిత్య రాజన్న హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని పొట్టపెల్లి(బి) ఎడ్వూర్ గ్రామంలో నిర్వహించారు.ఈ శిబిరంలో డాక్టర్ వెంకటేష్ యాదవ్ దాదాపు 150 మంది రోగులను పరీక్షించి ఉచితంగా చూడడం జరిగిందని ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ మండల ప్రజలకు సేవలు అందించాలని ఆసుపత్రి సేవలను విస్తృతం చేస్తున్నామని ఈ అవకాశా న్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.ఈ శిబిరంలో మేనేజ్మెంట్ రాజేష్,స్టాప్ సతీష్,సృజన,వినోద్,ప్రవీణ్ శ్యామ్,పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండలంలోని రాజుర మన్మద్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలను సందర్శిస్తూ ఎన్ఏఎస్ పరీక్షలను అడిగి తెలుసుకున్నారు.పిల్లలను తరగతి గదిలో కొన్ని ప్రశ్నలను ప్రశించారు.వారి నైపుణ్యతన తెలుసుకున్నారు.వంటగదిని పరిశీలించారు.రికార్డులను పరిశీలించి ప్రధానోపాధ్యాయులు ఆర్.రాజేశ్వర్ ను ప్రశంసించారు విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి విద్యను బోధించాలని వారిని ఉన్నత శిఖరాలను చేరుకునేలా ఉపాధ్యాయులు మంచి బోధన అంది ఇవ్వాలని విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడేలా చూడాలని మరిన్ని సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అందరి బాంధవుడు సిఎం రేవంత్

## ఇంచార్జ్ రావుల గంగారెడ్డి

**ప్రజాపక్షం/ముధోల్ :** రాష్ట్ర ప్రజలందరి బాంధవుడు సిఎం రేవంత్ అని కాంగ్రెస్ పార్టీ ముధోల్ మండల ఇంచార్జ్ రావుల గంగారెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుసుకున్నారు.సీఎం రేవంత్ హయాంలోనే ప్రజాపాలన కొనసాగుతోందని గుర్తుచేశారు.ప్రజ.లకిచ్చిన ప్రతి వాగ్దానాన్ని నేరవేరుస్తారని హామీ ఇచ్చారు.ప్రజల ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో బతకాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోవింద్ పటేల్,పల్లోళ్ల నాగేష్,అజిజ్,కిషన్ పటేల్,ఖలీద్ పటేల్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్,దిగంబర్,భుజంగ్‌రావు పటేల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత దళితబంధు రాని వారు దరఖాస్తులు అందజేయాలి

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** దళితబంధు రెండో విడత నిధులు మంజూరు చేయించే బాధ్యత హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి తీసుకోవడం చాలా సంతోషకరమని దళితబంధు కమిటీ సభ్యుడు కాతాల రంజిత్ పేర్కొన్నారు. వారికి దళితుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇల్లందకుంట మండలంలోని రెండో విడత దళితబందు రాని వారు ఉదయం 10 గంటలకు హుజురాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటి వద్ద ధరఖాస్తులు నేరుగా తీసుకోనున్నారని తెలిపారు. ఈ ధరఖాస్తులను తానే స్వయంగా పై అధికారులకు పంపించి దళితుల పక్షాన నిలబడి దళిత బంధు అందే విధంగా పోరాటం చేస్తారని, కావున హుజురాబాద్ నియోజకవర్గ దళితబంధు రెండ విడత రాని వారందరూ ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.







# ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదినవేడుకలు

**ప్రజాపక్షం / గొల్లపల్లి :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో ధర్మపురి నియోజకవర్గ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలమేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సియం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తూ ప్రజలగుండెల్లో వారు చిరస్థాయిగా నిలిచిపోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు సత్యనారాయణ గౌడ్, చిర్ర గంగాధర్, అరవింద్ గౌడ్, మాజీ ఎంపిటిసిలు లంబలక్ష్మణ్, దాసరి తిరుపతి గౌడ్, ఉప సర్పంచ్‌లు హరికిరణ్, కొండ వెంకటేష్, పట్టణ అధ్యక్షులు మహేష్, క్యాస గంగాధర్, చిర్ర దిలీప్, చెవుల మద్ది గంగాధర్, చెవుల మద్ది విక్రమ్, గడ్డం తిరుపతి రెడ్డి, నల్లరాంరెడ్డి, సుద్దాల శేఖర్, రాజారావు, రామ్మోహన్ రెడ్డి, సతీష్ గౌడ్, దేవేందర్, కాసారపు ప్రవీణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్చోడ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రమైన ఇచ్చోడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. నాయకులు కల్లెం నారాయణ రెడ్డి, కుమ్రం కోటేశ్వర్, చోలే ప్రభాకర్, బైరి లచ్చన్న, ఆశన్న, విజయ్ సింగ్, మల్లయ్య, మహబూబ్, క్రాంతి, శివకాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**నిజామాబాద్ ప్రతినిధి :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సిఎం రేవంత్‌రెడ్డి 55వ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ భవన్‌లో రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు రమేష్ రెడ్డి, రాజారెడ్డి, తారాచంద్, విక్కీయాదవ్, వేణురాజ్, విపుల్‌గౌడ్, నరేందర్‌గౌడ్, సంతోష్, లింగం, ప్రీతం, పోలఉషా, చంద్రకళ, రేవతి, వినయ్, భాస్కర్, సాయిలు, విజయ, రాణిపాల్గొన్నారు.

**బోధన్ :** నిజామాబాద్ జిల్లా బోధన్, సాలూరా మండలం హున్స గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మందర్న రవి, బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్ ఆధ్వర్యంలో గ్రామంలోని సోమేశ్వర ఆలయం వద్ద కేక్ కటింగ్ చేసి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, అశోక్, ప్రకాష్, శివకుమార్, నాని, శివకుమార్, ప్రకాష్, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

**బోధన్ :** బోధన్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, పట్టణ అధ్యక్షుడు పాషా మోహినోద్దీన్, నాగేశ్వర్ రావు, వసంత్ కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

**మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను విద్యార్థుల మధ్య మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పరీక్ష అట్టలు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎడపల్లి :** సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంతో పాటు జాన్కంపేట్, పోచారం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్ శ్రేణులు కేకులు కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్, రాధా కిషన్ గౌడ్, జహీరోద్దీన్, విజయ్ గౌడ్, సంజయ్, తాహెర్, మోహన్, లింగం, గంగాధర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దుదిగాం గంగాధర్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు క్యాతం తిరుపతి రెడ్డి, మేడికొండ రమేష్, ఐలాపురం భూమారెడ్డి, బండి రాజేష్, శంకర్ రెడ్డి, అశోక్, వెంకట్, నరేష్, రామానుజం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**మల్లాపూర్ :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, సీనియర్‌నాయకులు మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, మాజీ ఎంపిపి రాజన్న, మాజీ సింగిల్ విండో చైర్మన్ మల్లారెడ్డి, గ్రామాల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బాన్సువాడ :** బాన్సువాడ పట్టణంలోని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పరిపాలనలో తనమార్కును చూపిస్తూ, ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడు ప్రజా సేవలో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, మునిసిపల్ చైర్మన్ జంగం గంగాధర్, మాజీ జడ్పిటిసి నార్ల రత్నకుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నార్ల రవీందర్ గుప్తా, నార్ల సురేష్ గుప్తా, అంజిరెడ్డి, మాజీ ఎంపిపి భూనేకర్ ప్రకాష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు కృష్ణారెడ్డి, గంగుల గంగారాం, నాయకులు గోపాల్‌రెడ్డి, ఎజాస్, బాబా, హకీమ్, రాజేశ్వర్, కుమ్మరి రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నిజాంసాగర్ :** ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివనగర్ మండలంలో సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సిఎంకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నిజాంసాగర్‌లో ..** నిజాంసాగర్ మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, పిట్లం ఎఎంసి చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్, గుర్రపు శ్రీనివాస్‌పటేల్, రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కొత్తపెల్లి :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కొత్తపల్లి ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు మడుపు మోహన్, మాజీ ఎంపిటిసి లక్ష్మినారాయణ, పెరుమాండ్ల నిర్మల, మండల కార్యదర్శి రంగనాయక్, కొత్తపల్లి మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు మెరుగు సంపత్, మైనార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నూర్‌భాయ్, మండల మహిళా శాఖ అధ్యక్షురాలు గద్దల సుజాత, గ్రామ శాఖ అధ్యక్షులు భూపతి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

**ఆసిఫాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆసిఫాబాద్ పట్టణంలోని డిసిసి జిల్లా అధ్యక్షుడు నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటం వద్ద కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మసాజ్ చరణ్, మాజీ ఎంపిపి బాలేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యుడు మల్లేష్, కాంగ్రెస్ నాయకులు అసద్, వసంతరావు, మహేష్ గౌడ్, భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

**కాసిపేట :** కాసిపేట 1 గని ఆవరణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐఎన్‌టియుసి సెక్రెటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు గని వద్ద బాణసంచాలను పేల్చి అనంతరం కేక్‌ను మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్య, బన్న లక్ష్మణ్‌దాస్, సీనియర్ ఉద్యోగి తిరుపతి కట్ చేశారు. నాయకులు భూమయ్య, లక్ష్మణ్ దాస్, బాపు, కన్నయ్య, శంకర్, రాజేష్, రాజ్ కుమార్, శ్రీకాంత్ పాండే, శీను, తిరుపతి, మహేష్, సాయి, రాజ్ కుమార్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**నేరడిగొండ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నేరడిగొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు తినిపించారు. ఎఎంసి వైస్ చైర్మన్ ఆడే వసంతరావు,బద్దం పొతారెడ్డి,రాజు రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.











**చందుర్తిలో..**

**చందుర్తి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి,మాజీ జెడ్‌పిటీసి నాగం కుమార్, నాయకులు పులి సత్యం, మ్యాకల గణేష్,కనకరాజు, ప్రసాద్, నవీన్, అజయ్, నారాయణ ఉన్నారు.

